

'నల్లగొండ'లో 74.02% నమోదు

మెయిన్‌లో...

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 15 మే, 2024 | పేజీలు : 2

# కార్యకర్తలే.. నా బలం, బలగం

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

**ప్రజాపక్షం/సూర్యాపేట :** నా బలం.. బలగం కార్యకర్తలేనని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని బాలాజీ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సూర్యాపేట నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ ఏజెంట్లు, ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన పార్లమెంట్ ఓటింగ్ సరళిగురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అవినీతి అక్రమాలపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆయన అనుచరులు గత పది సంవత్సరాలుగా నియోజకవర్గంలో చేసిన అవినీతి,అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి వారి ఆస్తులను పేదలకు పంచుతానని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే జగదీష్ రెడ్డి కేవలం తన ఓటు హక్కును వినియోగించుకోని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో లేకుండా హైద్రాబాద్‌కు వెల్లిపోయారని ఎద్దేవ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘువీర్ రెడ్డి గెలుపు పోలింగ్‌కు ముందే ఖాయమైందన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో ఆయనకు లక్ష ఓట్లు పోలవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రఘువీర్ రెడ్డి విజయోత్సవాలు సూర్యాపేట నుండే మొదలవుతాయని నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సూర్యాపేట నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో 63శాతం పోలింగ్ నమోదైతే నేడు పార్లమెంట్ ఎన్నికల్లో 73.09 శాతం నమోదైందన్నారు. నియోజకవర్గంలో చివ్వెంల మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలో 91.03శాతం అత్యధికంగా నమోదు కావడం పట్ల ఆ గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలను అభినందించారు. 70 పోలింగ్ బూత్‌లో 90శాతానికి పైగా పోలింగ్ నమోదైనట్లు చెప్పారు. పట్టణంలోని ఓ బూత్‌లో అతి స్వల్పంగా 25శాతం పోలింగ్ నమోదైందని దీనిపై అధికారులకు విచారణ చేయాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. గెలుపు ఓటములు తనకు కొత్త కాదని ప్రజా సంక్షేమమే ముఖ్యమన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా



### ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి

సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు నిత్యం తాను అందుబాటులో ఉంటానని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి అన్నారు. తన తండ్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి గెలిచిన ఓడిన ప్రజల మధ్యలోనే ఉన్నారని చెప్పారు. ఆయనను స్ఫూర్తితో తాను ప్రజలకు అందుబాటుల ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన్నారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గంలో పర్యటించిన తనకు ప్రజలు అనేక సమస్యలు తెలిపారని వాటి పరిష్కారం కోసం సంబంధిత మంత్రులు, శాఖల అధికారులతో సంప్రదింపులు జరిపి పరిష్కారమయ్యేలా చూస్తాన్నారు. పెన్‌పహడ్ మండలంలో ఎస్ఆర్ఎస్పి కాల్వతో సాగునీరు అందించాలని కోరగా త్వరలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు. అలాగే రహదారుల సమస్యలను తన దృష్టికి ప్రజలు తీసుకవచ్చారని వాటిని సంబంధిత మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో మాట్లాడి రోడ్ల మరమ్మతులు చేసేందుకు కృషి చేస్తాన్నారు. రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ నిత్యం పార్టీ కోసం నాయకులు, కార్యకర్తల శ్రేయస్సును కోరి పరితపించే నాయకుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అని చెప్పారు. తాను అనేక విషయాలు నేర్చుకున్నానని ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగే నాయకుడు సూర్యాపేట నియోజకవర్గంలో ఉండడం ప్రజల అదృష్టమన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అబ్జర్వర్ అన్నెపర్తి జ్ఞానసుందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, సూర్యాపేట మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పెన్‌పహడ్, చివ్వెంల, ఆత్మకూఎస్, సూర్యాపేట రూరల్ మండలాల అధ్యక్షులు తూముల సురేష్ రావు, ధరావత్ వీరన్న నాయక్, కందాల వెంకట్ రెడ్డి, కోతి గోపాల్ రెడ్డి, నాయకులు చింతమళ్ళ రమేష్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న లాంటి వారు చట్టసభల్లో ఉండాలి

## నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం




**ప్రజాపక్షం / చిట్యాల :** తీన్మార్ మల్లన్న లాంటి పోరాట పటిమ గల వారు చట్ట సభల్లో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని నల్లగొండ జిల్లా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం జరిగిన నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల శాసనమండలి పట్టభద్రుల ఎన్నిక సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత నియంత పాలనను గద్దె దించేవరకు తన ఛానల్ ద్వారా ప్రజలను ఉత్తేజ పరిచిన ఉత్తమ జర్నలిస్ట్‌గా, ప్రజల మనిషిగా తీన్మార్ మల్లన్న సుపరిచతమైన వ్యక్తి అని కొనియాడారు. గత ఎంఎల్‌సి ఎన్నికలలో కూడా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిన మల్లన్న ఈ ఎన్నికలో ఘణ విజయం సాధించడం ఖాయమన్నారు. నియోజకవర్గంలోని పట్టభద్రులు తమ ఓటును తప్పకుండా మల్లన్న వేసి గెలిపించాలని వీరేశం కోరారు. ఈ సమావేశంలో ఏవిఎం విద్యా సంస్థల అధినేత పాపిరెడ్డి, మాజీ ఎంఎల్‌సి పూల రవిందర్, నాయకులు శ్రీనివాస్, శంభయ్య, రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారం అపూర్వం

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



# అర్హత లేకుండా ప్రసవాలు.. ఆసుపత్రి సీజ్




## జిల్లా కేంద్రంలోని సుప్రజ ఆసుపత్రి సీజ్

## సహజ ప్రసవాలు కాకుండా అన్ని ఆపరేషన్లే

## గుర్తించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం

**ప్రజాపక్షం/సూర్యాపేట ప్రతినిధి :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని సుప్రజ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సీజ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ ఆదేశాలతో సిసెక్షన్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించారు. దీంతో ఆసుపత్రిలో జరుగుతున్న తతంగం అంతా ఒక్కసారిగా బయటపడింది. ఆసుపత్రి నిర్వహకురాలు డాక్టర్ జె సుప్రజ జనరల్, స్త్రీల ప్రత్యేక చికిత్స నిపుణురాలుగా కాగా ఆమె నిబంధనలకు విరుద్దంగా గైనకాలజిస్టు కాకున్న ప్రసవాలు చేస్తున్నట్లు తనిఖీలో గుర్తించారు. దీనికి తోడు ఆమె సంవత్సరం వ్యవధిలో 46 ప్రసవాలను సాదారణంగా చేయకుండా ఆపరేషన్ల ద్వారా చేయగా రెండు మాత్రమే సాదారణ ప్రసవాలు చేసినట్లు తెలింది. దీనికి తోడుగా ఆమె భర్త రెడీయాలజిస్టు డాక్టర్ రమేష్ చంద్ర విద్యానగర్‌లోని జనని స్కానింగ్ సెంటర్‌ను ఏలాంటి అనుమతులు లేకుండా విద్యానగర్ నుండి ఈ ఆసుపత్రి తరలించడంతో నోటీసులు జారీ చేశారు. 15రోజుల వ్యవధిలో సరైన సమాధానం, ఆసుపత్రి నిర్వహణలో మార్పులు రాకుంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆసుపత్రిలోని ఆపరేషన్ థియోటర్, ల్యాబ్‌లు అస్తవ్యస్థంగా ఉండడంతో సీజ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం మాట్లాడుతూ ఆసుపత్రి నిర్వహకులు ప్రభుత్వ నిబంధన మేరకు నడుచుకోవడం లేదన్నారు. రక్త పరీక్ష కేంద్రంలో 2 నుండి 8 డిగ్రీల సెల్సియస్‌లో ఉండాల్సిన టైఫాయిడ్, యూరిక్ యాసిడ్ కిట్, ఆల్కాలిన్ పాస్పెట్ కిట్,హెచ్ఐవి, గ్లూగోజ్ ఈసిడి కిట్,సిఆర్‌పి కిట్, టర్బో లేటిక్స్ పరీక్షలకు సంబంధించిన కెమికల్స్ 37 డిగ్రీల సెల్సియస్ గది ఉష్ణోగ్రతలో ఉన్నట్లు గుర్తించామన్నారు. దీని ద్వారా ఆయా పరీక్షలు చేయించుకునే రోగులకు సరైన ఫలితం రాదని తెలిపారు. ఆసుపత్రిలో 20 బెడ్‌లకు అనుమతి తీసుకోని అంతకు మించి వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోదక టీకాల అధికారి వెంకటరమణ, మాతా శిశుసంక్షేమ అధికారిణి డాక్టర్ జయశ్యాంసుందర్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ జి చంద్రశేఖర్, వైద్య ఆరోగ్య శాఖ మీడియా అధికారి ఎ అంజయ్య గౌడ్‌లు పాల్గొన్నారు.

## దాతల సహకారం అభినందనీయం



**ప్రజాపక్షం/నూతనకల్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని డాక్టర్ కిసర అశ్రిత అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యం కోసం వచ్చే రోగుల సహాయార్థం విల్ చైర్‌ను నీలకంఠ ఫిల్లింగ్ సెంటర్ యాజమాన్యం ఉచితంగా అందజేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. దాత భీమిడి యుద్ధంరెడ్డి, అశోక్ రెడ్డి, నారాయణరెడ్డి, సుధాకర్ రెడ్డిలకు, లక్ష్మారెడ్డి, సుభాష్ రెడ్డి, సందీప్ రెడ్డిలతో పాటు నాగార్జున కళాశాల వారి సహకారంతో బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## మొక్కజొన్న విత్తనాల పంపిణీ

**ప్రజాపక్ష/ఆలేరు :** ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘ చైర్మన్ దార సురేష్ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత మొక్కజొన్నల విత్తనాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామకృష్ణ, ఆచ్చిన ఇస్తారి, మల్లయ్య సోమయ్య తదితరులు ఉన్నారు.

## చెడు అలవాట్లకు బానిస కావొద్దు



**ప్రజాపక్షం/ఆలేరు :** గ్రామాలలో యువత చెడు అలవాటుకు బానిస కావద్దని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుగ్గ నవీన్ అన్నారు. మంగళవారం ఆలేరు మండలం షర్బనాపురం గ్రామంలో డివైఎఫ్ఐ గ్రామ సమావేశం మాజీ అధ్యక్షుడు గడ్డమీది ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ యువకులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోగా అధ్యక్షులుగా సైదుపురం నరేష్ కార్యదర్శిగా మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బుగ్గ ప్రవీణ్, సుధగాని నవీన్, కార శ్రీకాంత్, నవీన్, కిరణ్, మణికంఠ, నరేందర్, ప్రశాంత్, సిద్ధార్థ, ప్రశాంత్, ప్రకాష్, నాగరాజు, వంశీ, సాయికుమార్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** చౌటుప్పల్ మునిసిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన చాట్ల బాలయ్య కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం అదే గ్రామానికి చెందిన సుర్కంటి జగన్ మోహన్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, నాయకులు ఊదరి వెంకటేష్, దేశెట్ల బిక్షం, నర్సింహ్మా, ఉపేందర్,వెంకటయ్య తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి ఇంటికి మంచినీరు అందేలా చర్యలు



**ప్రజాపక్షం/కోదాడ :** ప్రతి ఇంటికి మంచినీరు అందే విధంగా చర్యలు తీసుకుంటామని డిస్ట్రిక్ ట్రాన్స్‌పోర్టు అధికారి సురేష్‌రెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో అధికారి సురేష్‌రెడ్డి మంచినీటి సమస్యపై వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.పలు వీధుల్లో మంచినీరు అందడం లేదని స్థానిక మహిళలు జిల్లా ట్రాన్స్‌పోర్టు అధికారి దృష్టికి తీసుకవెళ్లారు. సమస్యను పరిశీలించారు.కాగా ఆయన జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారిగా ఉంటూ మున్సిపాలిటిలో 21,22,29,30,31 వార్డులకు ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# సాగర్‌లో పెరిగిన పోలింగ్ శాతం



**ప్రజాపక్షం /హాలియా :** నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కుందూరు రఘువీర్ రెడ్డి నాగార్జునసాగర్ కు చెందిన వాడు కావడంతో నాగార్జునసాగర్ లో పోలింగ్ శాతం గరణీయంగా పెరిగింది. నాగార్జునసాగర్ లో మొత్తం ఓట్లు 2,36484, కాగా ఇందులో 1,76190 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 87,949 పురుషులు కాగా 88231 ఓట్లు ఉన్నాయి. సాగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాలలో మాడుగుల పెల్లి మండలం లో 86శాతం పోలింగ్ కావడం గమనార్హం. మొత్తంగా సాగర్ నియోజకవర్గం 74.50 శాతం ఓట్లు పోలయ్యాయి. పార్టీల వారీగా చూసినట్లయితే కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలింగ్ శాతం పెంచేందుకు తీవ్రంగా శ్రమించారు. కొన్ని బూతులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దగా పట్టించుకోకపోవడంతో ఎక్కువ శాతం ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసేందుకు మొగ్గు చూపారు. గ్రామీణ ప్రాంతాలలో బిజెపి ప్రభావం పెద్దగా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసిన రఘువీర్ రెడ్డికి సాగర్ నియోజకవర్గం నుంచి భారీ మొత్తంలో మెజార్టీ వస్తుందనే నమ్మకాన్ని కాంగ్రెస్ నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ అన్నారు. చౌటుప్పల్ మండలంలోని జైకేసారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రెండు నెలలుగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చిన కూడ కొనుగోలు చేయకపోవడం దారుణమని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్ని బస్తాలు సరిపడా సరఫరా చేసి, ట్రాన్స్‌పోర్ట్ కోసం లారీలను కూడ సప్లై చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని వీడి వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రహదారి దిగ్బందం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,మాజీ సింగిల్‌విండో చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, నాయకులు రాగీరు కిష్టయ్య, పొట్ట శ్రీనివాస్, చీరిక అలివేలు, పల్లె మధుక్రిష్ణ, బోదాసు వెంకటేష్, మాడగొని మారయ్య, పల్లె శివకుమార్, దొడ్డి లింగస్వామి, సమ్మిరెడ్డి సత్తిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# కిట్స్ కళాశాలపై అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాం



**ప్రజాపక్షం/కోదాడ :** ఉమ్మడి జిల్లాలోని ఏకైక మహిళ కళాశాలగా గుర్తింపు పొందిన కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై కొందరు వ్యక్తులు చేస్తున్న అసత్య ప్రచారాలను ఎల్‌హెచ్‌పిఎస్ సంఘం పక్షాన ఖండిస్తున్నట్లు ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోట్యా నాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజునాయక్‌లు అన్నారు.మంగళవారం పట్టణంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల బాలికలకు ఉన్నత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న కళాశాల కిట్స్ కళాశాల అన్నారు. యూనివర్సిటిలో విద్యార్థి సంఘ నాయకుడిగా చలామణి అవుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదివే కళాశాలకు అనుమతులు రాకుండా ఫిర్యాదులు చేయడం సమంజసం కాదన్నారు. బేటి పడావో బేటి బచావో అనే నినాదానికి అనుగుణంగా కళాశాల బాలికలకు ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తుందన్నారు. కళాశాల యజమాన్యం ఎంతో మంది పేద విద్యార్థినులకు విద్యతో పాటు ఉచిత వసతి కల్పించిందన్నారు. కళాశాల నుండి వందలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలకు చేరుకున్నారని తెలిపారు. కళాశాలలో చదివే విద్యార్థినులకు అండగా ఎల్‌హెచ్‌పిఎస్ ఉంటుందన్నారు. త్వరలో ఎల్‌హెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో జెఎన్‌టియూ విసిపి కలుస్తామన్నారు.సమావేశంలో ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రవినాయక్,నియోజకవర్గ అధ్యక్షులు నాగేశ్వర రావు నాయక్, నాయకులు సంజయ్‌గాంధీ, నాగరాజు,శివాజీనాయక్,బాలాజీనాయక్, భోజ్యానాయక్ పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ పరామర్శ



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌-రూరల్ :** మండలంలోని బూరుగడ్డకు చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్‌దేశ్ ముఖ్ తల్లి నాగలక్ష్మి ఇటీవల అనారోగ్య కారణాల మృతిచెందగా రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం హుజూర్‌నగర్‌లో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న జర్నలిస్టు యలక సైదులును పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్‌రూరల్ :** మండలంలోని బూరగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహవేణుగోపాలస్వామి దేవాలయంలో వేంచేసియున్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి వారికి మంగళవారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజలో భాగంగా స్వామివారికి పంచామృతాభిషేకం, 108 తమలపాకులచే ఆకుపూజ,గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము,పులిహోర,వడమాల,ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ ఇంచార్జి ఈవో టి.వెంకటచలపతి,అర్చకులు హరీష్‌చార్యులు,మనోహరచార్యులు,రామిశెట్టి శ్రీనివాసరావు,మీలా ఉమామహేశ్వరరావు,కంచర్ల సులోచన,రమాదేవి, శ్రీలత, దీపిక, ప్రదీప్‌రెడ్డి,మాధురి, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్ గౌడ్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** 202425 విద్యాసంవత్సరంలో కార్పోరేట్ కళాశాలల్లో ప్రవేశం కోసం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, పిహెచ్‌సి, మైనార్టీల విద్యార్థుల నుండి కార్పోరేట్ కళాశాలల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె లత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో 7.0 జిపిఎకుపైగా సాధించిన విద్యార్థులు అర్హులని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్, కెజిబివి, ఎయిడెడ్, మున్సిపల్, జిల్లా పరిషత్ ప్రభుత్వ రెసిడెన్షియల్, జవహార్ నవోదయ విద్యాలయం, బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు అర్హులన్నారు. ఆసగ్తిగల విద్యార్థులు https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను జూన్ 3న ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కోసం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాయంలో సంప్రదించాలని కోరారు.

## మృతుని కుటుంబానికి ఎంపిపి పరామర్శ



**ప్రజాపక్షం/ రామన్నపేట :** మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన జిట్టబోయిన చిన్నఅంజయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎంపీపీ పూస బాలమణిబాలనరసింహ అంజయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులను పరామర్శించారు.

## ఆర్థికసాయం అందజేత

**ప్రజాపక్షం/నూతనకల్ :** మండలలోని ఎర్రపహడ్ గ్రామానికి చెందిన లింగాల అబ్బసాయిలు ఇటీవల మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుల రవి యాదవ్, కేతం మహేందర్‌లు మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థికసాయంగా క్వింటా బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రామచంద్రయ్య, నాయకులు జలగం యోగానందం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, వెంకన్న, లింగయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.